

## సత్ప్రవర్తనతో మెలగండి

- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు
- క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే నగర బహిష్కరణ చేస్తాం
- షీటర్లతో కౌన్సిలింగ్‌లో సౌత్ జోన్ ఏసీపీ బంగారు రాజు

వివరాలు 7లో

18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
సోమవారం 23 సెప్టెంబర్ 2024 పేజీలు 8

# ముంపు బాధితులు ప్రతిఒక్కరికీ న్యాయం



- ఏ ఒక్కరూ మిగిలిపోకుండా వివరాల నమోదు
- ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సృజన



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** వరద ప్రభావిత ప్రాంతాల్లోని ముంపు బాధితులు ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుందని.. ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన స్పష్టం చేశారు. విజయవాడ అర్బన్ పరిధిలో 32 వార్డులు, 179 సచివాలయాల పరిధిలో ఎన్యూమరేషన్ ప్రక్రియను పూర్తిచేయడం జరిగింది. అయితే ఏ ఒక్క కుటుంబమూ ఎన్యూమరేట్ కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించి, ఇంకా ఎవరైనా మిగిలియుంటే వారిని కూడా జాబితాలో చేర్చేందుకు చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో కలెక్టర్ సృజన ఆదివారం అజిత్‌సింగ్‌నగర్, ఆంధ్రప్రభ కాలనీ 259 వార్డు సచివాలయాన్ని సందర్శించి అనంతరం రాజరాజేశ్వరిపేటలో పర్యటించారు.

మిగతా 2లో...

## అభివృద్ధి అంటే టీడీపీ..

### టీడీపీ అంటేనే అభివృద్ధి

పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా



వివరాలు 2లో



అరాచకానికి ఆది.. అంతం

## వైయస్ జగన్

ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

7



# ప్రజానాయకుడు మోపిదేవి

- ఆయన టీడీపీలోకి రావడం శుభ పరిణామం
- భయపెడితే భయపడే జాతి మత్స్యకారుల జాతి కాదు
- మత్స్యకారుల అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రూపకల్పన చేస్తాం
- ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర
- కష్టపడి పైకి వచ్చా... విలువలతో రాజకీయాల్లో ఉన్నా..
- బాధ్యతలు పూర్తి చేశాకే పార్టీకి రాజీనామా చేశా
- మాజీ మంత్రి, పూర్వ రాజ్యసభ సభ్యులు మోపిదేవి



2

## 400 మొబైల్ ఫోన్ల రికవరీ



- రికవరీ ఫోన్లను బాధితులకు అందించిన సీపీ ఎస్.వి.రాజ శేఖర బాబు
- సీఈఐఆర్/చాట్ బాట్ పోర్టల్ల ద్వారా మొబైల్ ఫోన్లను రికవరి చేసిన ఎన్టీఆర్ జిల్లా పోలీసులు
- అనంతరం కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూమ్ లను పరిశీలించిన సీపీ

వివరాలు 2లో...

# ప్రజానాయకుడు మోపిదేవి వెంకటరమణ రావు

**ఆయన టీడీపీలోకి రావడం శుభ పరిణామం**

**భయపెడితే భయపడే జాతి మత్స్యకారుల జాతి కాదు**

**మత్స్యకారుల అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు రూపకల్పన చేస్తాం**

**ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**కష్టపడి పైకి వచ్చా... విలువలతో రాజకీయాల్లో ఉన్నా..**

**బాధ్యతలు పూర్తి చేశాకే పార్టీకి రాజీనామా చేశా**

**మాజీ మంత్రి, పూర్వ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు**



విజయవాడ బ్యూరో, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ : మాజీ మంత్రి, పూర్వ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ శ్రీరామ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సాంప్రదాయ మత్స్యకారుల ఆత్మీయ సభ విజయవంతం అయ్యింది. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసి, అలాగే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడడానికి గల కారణాలు తెలియజేయడం కొరకు మత్స్యకార సోదర కుల సంఘీయులతో ఆత్మీయులతో ఈ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్స్యకార కుల ప్రతినిధులు హాజరై కులాలు, పార్టీలకు అతీతంగా మత్స్యకార ప్రతినిధులకు అండగా నిలబడిన అవసరం ఉందని ప్రసంగించారు. ఇప్పటికే చాలా అవకాశాలు కోల్పోయామని, మత్స్యకార ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడిన మత్స్యకార సోదరులుగా మేము వారి వెనుక ఉంటామని చెప్పారు. అలాగే మత్స్యకారుల సమస్యల పరిష్కార విషయంలో మోపిదేవి వెంకట రామారావు, కొల్లు రవీంద్రతో కలిసి నడుస్తామని కూడా ఈ సందర్భంగా ప్రతినిధులు తెలియజేశారు.

ముఖ్య అతిథి ఎక్సైజ్, గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ మోపిదేవి వెంకటరమణ రావు లాంటి ప్రజానాయకుడు టీడీపీ లోకి రావడం శుభ పరిణామం అన్నారు. భయపేడితే భయపడే జాతి కాదని, అన్యాయంగా జైలలో అక్రమంగా నిర్బంధించిన కూడా పార్టీ తనకి అండగా ఉందని చెప్పారు. మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుటకు ప్రత్యేక పథకాలు రూపకల్పన చేస్తామని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా ఉపయోగించి మత్స్యకారులకు మరింత ఆర్థిక పరిపుష్టి సాధించేందుకు కృషి చేస్తామని చెప్పారు. మత్స్యకార సొసైటీ ఆధ్వర్యంలో ఫుడ్ ప్రాసెస్ యూనిట్లు నెలకొల్పుటకు ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారుల ఐక్యత కొరకు ఇటువంటి ఆత్మీయ సమాసాలు ఏర్పాటు చేయడం అభినందనీయం, స్వాగతనియం అంటూ గతంలో కూడా అనేక మత్స్యకారుల ఐక్యత సమావేశాలు ఏర్పాటు చేసిన విషయం కూడా ఈ సందర్భంగా మంత్రి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, పూర్వ రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రామారావు మాట్లాడుతూ 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొన్నారని ఎంపీపీ నుంచి ఎంపీ వరకు అంచలంచలుగా కష్టపడి పైకి వచ్చాన్నారు. విలువలతో రాజకీయాల్లో ఉన్నాను, కళంకిత రాజకీయాలు ఎన్నడు చేయలేదని, కేడర్ తోనే తన శ్వాస కేడర్ తోనే తన జీవితం అనుకున్న సమయంలో జగన్మోహన్ రెడ్డి తనకు సీటు నిరాకరించటం మింగుడుపడని చర్య, తీవ్ర అవమానానికి గురి గురిచేసిందిని అన్నారు. తనకి సీటు నిరాకరించినా కూడా తనకు అప్పచెప్పిన బాధ్యతలు నిర్వహించి తర్వాతనే పార్టీకి రాజీనామా చేశానని చెప్పారు. తాను పార్టీ మారతానని కలలో కూడా అనుకోలేదని, పార్టీ మారడానికి అనేక కారణాలు ఉన్నాయని అవి ఈ సందర్భంగా ప్రస్తావించడం సబబు కాదని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియంతృత్వ పోకడలు నచ్చక సుమారు రెండు సంవత్సరాల రాజ్యసభ పదవికి సమయం ఉన్నా కూడా రాజీనామా చేశాను. తాను ఏ పార్టీలో ఉన్న నా జాతి సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షులు చంద్రమౌళి, పూర్వ శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, బడుగు శ్రీకాంత్, జల్లా గోపీనాథ్, ఒడుకు గోపి, నరేంద్ర, మల్లాడి రాజు, కొక్కిలిగడ్డ మహేష్, ఆంధ్ర యూనివర్సిటీ ఉద్యోగుల సంఘం మల్లీడు రాంబాబు, జనసేన రాష్ట్ర నాయకురాలు ఘంటసాల వెంకటలక్ష్మి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షులు బర్రి ప్రసాద్, తెలంగాణ అగ్ని కుల క్షత్రియ సంఘం అధ్యక్షులు టి.వి. రావు, నెయ్యల సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాటా గోపి, పట్టపు సంఘం రాష్ట్ర నాయకులు ఆర్. గోవింద్, వాడబలిజ రాష్ట్ర నాయకులు ముత్యాలు, రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు చిలకలపూడి పాపారావు, వడ్డీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సైదు గాయత్రి, రాష్ట్ర నాయకులు పీత శ్రీనివాసరాజు, వన్నెకుల క్షత్రియ సంఘం మాజీ డైరెక్టర్ భరత్ రెడ్డి, తెలంగాణ అగ్ని కుల క్షత్రియ సంఘం అధ్యక్షులు టి.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ కోరుకున్న కూటమి ప్రభుత్వం వచ్చింది



**పామర్రు సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమాలు పామర్రు నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రమైన తోట్లవల్లూరులో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వినతి పత్రాల ద్వారా కొందరు తమ సమస్యలను విన్నవించగా, మరి కొందరు మా ఇబ్బందులను తొలగించాలని అభ్యర్థించడంతో తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ పట్టణాలు, గ్రామీణ వ్యవస్థలు నిర్వీర్యం అవుతున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వాటిని బలోపేతం చేసి అభివృద్ధికి బాటలు వేస్తోందన్నారు. వందరోజుల పాలన దిగ్విజయంగా ముగించుకుని అభివృద్ధివైపు ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తుందని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులను మాత్రమే ప్రభుత్వం చేపడుతుందని స్పష్టం చేశారు. ప్రజలలోకి వెళ్లాలి, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారన్నారు. అన్ని పట్టణాలలో, గ్రామాలలో ఈ కార్యక్రమాలు వారం రోజులు పాటు జరుగుతాయన్నారు. అధికారంలోకి రాగానే పింఛన్ సొమ్ము రూ.మూడు నుంచి రూ.నాలుగు వేలకు పెంచడం, దివ్యాంగులకైతే రెండింతలు చేసి రూ.6,000లు ఇవ్వడం శుభ పరిణామం అన్నారు. భూములకు భద్రతలేక, ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేశామన్నారు. వంద రోజుల్లోనే 16,437 డిఎస్సి పోస్టుల విడుదల చేశాం, అన్నా క్యాంటీన్లను పునరుద్ధరించామన్నారు. కేవలం ఐదు రూపాయలకే అన్నా క్యాంటీన్ల ద్వారా టిఫిను, భోజనం అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకుని, ప్రజలకు ఉపయోగపడే పనులనే ప్రభుత్వం చేపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. పొదుపు సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని చెప్పారు. వరద విపత్తు సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి 10 రోజులు బస్సులోనే ఉండి ప్రజలకు సహాయక చర్యలు అందేలా చూశారన్నారు. విపత్తు ప్రభావాన్ని తగ్గిస్తూ సహాయక చర్యలు అందించడంలో కృతార్థులయ్యారన్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద రహదారులు, మురికి కాల్వలు నిర్మిస్తామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలని, రాజీ పడరాదని హెచ్చరించారు. అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పాటైన వంద రోజులలోనే ప్రజలకు సుపరిపాలన అందించిందన్నారు. సంకల్పం, చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే అనేక విజయాలు సాధిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మెగా డి ఎస్ సి విడుదల చేయడం, పింఛన్లను ప్రభుత్వం సమర్థంగా పంపిణీ చేసిందన్నారు. భారీ వర్షాలు, బుడమేరు, గోదావరి, కృష్ణా నది వరదలతో గ్రామాలలోని వందల ఇళ్ళు జలదిగ్బంధంలో చిక్కుకుంటే సీఎం పది రోజులు బస్సులోనే ఉండి యంత్రాంగానికి స్ఫూర్తినిచ్చారన్నారు. ప్రకృతి విపత్తు ప్రభావాన్ని తగ్గించి యంత్రాంగం సమర్థంగా పని చేసేలా చూశారని వివరించారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా యంత్రాంగం పరిపాలనలో నిమగ్నమయిందని చెప్పారు. ప్రజల సంక్షేమం కొరకు ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని కుమార్ రాజా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరాం, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తాసిల్దార్, ఎండిఓ, వివిధ శాఖల అధికారులు, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 400 మొబైల్ ఫోన్ల రికవరీ



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఆదేశాల మేరకు మొబైల్ ఫోన్ రికవరీ డ్రైవ్ లో భాగంగా రికవరి చేసిన 400 మొబైల్ ఫోన్లను ఆదివారం కమాండ్ కంట్రోల్‌లో పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఫిర్యాదు దారులకు అందజేశారు. ఈ మూడవ విడత రికవరీ ఫోన్ల విలువ సుమారుగా రూ. 50 లక్షలు ఉండవచ్చు. సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్)/ చాట్ బాట్ పోర్టల్ల ద్వారా ప్రజల వద్ద నుండి దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరుగుతోంది. ఫిర్యాదు దారులు తమ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్నప్పుడు, పోలీసులకు ఫిర్యాదు చేస్తే, పోలీసులు ఐఎంఈఐ నెంబర్లు, అడ్రస్ ప్రూఫ్‌లను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేస్తారు. దీని తర్వాత, ఫిర్యాదుదారులకు ఒక అంకలెడ్జ్మెంట్ నెంబర్ ఇస్తారు. టీఎస్ పీ (టెలికామ్ సర్వీస్ ప్రొవైడర్) వారు ఈ ఐఎంఈఐ నెంబర్లను బ్లాక్ చేసి, ప్రస్తుతం ఆ ఫోన్ ను ఎవరు వాడుతున్నారో వారి వివరాలను పోలీసులకు అందిస్తారు. ఇలా రికవరీ అయిన మొబైల్ ఫోన్లను తిరిగి ఐఎంఈఐ నెంబర్‌ను అన్‌బ్లాక్ చేసి ఫిర్యాదు దారులకు అందజేస్తారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... ముంధుగా సైబర్ క్రైమ్ అధికారులను, సిబ్బందిని అభినందించారు. తమిళనాడు, తెలంగాణ, కేరళా ఇతర రాష్ట్రాలకు రికవరీ చేయడం జరిగింది. అందరి ఐ.ఎం.ఈ లను సర్వీస్ ప్రోవైడర్లకు పంపించడం జరుగుతుంది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు అద్భుతమైన టెక్నాలజీ తయారు చేసింది. చాట్ బాట్ ద్వారా కొన్ని ఫోన్లను రికవరి చేయడం జరిగింది. సైబర్ క్రైమ్ సిటిజన్ యాప్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అనేక కార్యక్రమాలు చేపట్టాము.ఇప్పటి వరకు 18000 మంది వరకు సైబర్ సిటిజన్ యాప్ ద్వారా అవగాహన కల్పించడం జరిగింది. మరో రెండు, మూడు నెలల్లో నాలుగు లక్షల మంది సైబర్ సిటిజన్ యాప్ ను డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. క్యూ ఆర్ కోడ్ ద్వారా ఈ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోవచ్చు. అందరూ ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలి. 1930 ని ప్రజలోకి తీసుకువెళ్లాలి. పోలీస్ వేషాధారణలో కాల్ చేసి కొంతమంది పోలీసుల మని బెదిరిస్తూ మీ ఫోన్ హ్యాక్ చేసి డబ్బులు కాజేస్తారు. అలాంటి వాటిని నమ్మవద్దు. ఒకరు అలాగే 1.7 కోట్ల నగదును పోగొట్టుకున్నారు. మీరు 1930కి కాల్ చేస్తే ఆయా అకౌంట్ లను ఫ్రీజ్ చేయడం జరుగుతుంది. మీరు వెళ్లి మరో 10మందికి సైబర్ సిటిజన్ యాప్ పై అవగాహన కల్పించాలి. బీ సైబర్ సిటిజన్ క్యాంపెన్ నిర్వహించడం జరుగుతుంది. ఈ కాలంలో మొబైల్ మన జీవితంలో చాలా ముఖ్యం అయ్యింది. కావున ఈ మొబైల్ రికవరీ మీకు స్వాంతన కలిగిస్తుందని తెలియజేసారు. ఇప్పటి వరకు ఎన్.టి.ఆర్.జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు మొత్తం 1,785 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి, ప్రజలకు తిరిగి అందజేయడం జరిగింది. మొదటి విడతగా 307 మొబైల్ ఫోన్లు, రెండవ విడతగా 628 మొబైల్ ఫోన్లు రికవరీ చేయబడ్డాయి అని తెలియజేసినారు. కాబట్టి, ప్రజలు సీఈఐఆర్/చాట్ బాట్ పోర్టల్ల సేవలను వినియోగించుకొని, తమ పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి పొందాలని పోలీస్ శాఖ సూచించింది. దీనిలో భాగంగా కంట్రోల్ రూం, కమాండ్ కంట్రోల్ రూమ్ లను పరిశీలించినారు. ఈ క్రమంలో సి.సి.కెమెరాల పనితీరును, ట్రాఫిక్ కంజెక్షన్ కోసం ఏర్పాటు చేయు ప్రత్యేకమైన సి.సి.కెమెరాలను పరిశీలించి దీనిమీద ఏ విధంగా చర్యలు తీసుకుంటే ప్రయాణికులు తక్కువ టైం లో గమ్యాలకు చేరుకుంటారు అనే విషయంపై అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. కామాండ్ కంట్రోల్ లోని సిబ్బంది పనితీరును గమనించి ఇంకా మెరుగైన సేవలను అందించే విధంగా తగిన సూచనలు చేశారు. అదేవిధంగా డైల్ 100, 112 కాల్స్ లకు త్వరితగతిన స్పందించి అతి తక్కువ సమయంలో కాల్స్ చేసినవారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటూ న్యాయం జరిగేలా చూడాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్‌తోపాటు డి.సి.పి. గౌతమి షాలి, ఏ.డి.సి.పి. జి.రామ కృష్ణ, ఎం.రాజారావు, సైబర్ క్రైమ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోహాన్స్ కెమికల్ కంపెనీ వ్యర్థాల రవాణాలపై సమగ్ర విచారణ జరిపించండి





### పొల్యూషన్ కంట్రోల్ అధికారుల నిర్లక్ష్యం వలన కాలుష్యంగా మారుతున్న గ్రామాలు

జగ్గయ్యపేట సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ : మండలంలోని ముక్త్యాల గ్రామంలో గల కోహాన్స్ కెమికల్ కంపెనీ వారు కంపెనీలో ఏర్పడిన కెమికల్ వ్యర్థాలను గుట్టు చప్పుడు కాకుండా రహస్యంగా అక్రమ రవాణా చేస్తూ అక్రమార్జనకు పాల్పడుతున్నట్లు ఈ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. కంపెనీ యాజమాన్యాలు ఇచ్చే మామూళ్ల వలన కాలుష్య నియంత్రణ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కంపెనీ వారు చేసే అక్రమ వ్యర్థాల రవాణాలతోపాటు అనేక కార్యకలాపాలకు అధికారులు కొమ్ము కాస్తున్నారని గ్రామస్తులు ద్వారా తెలుస్తుంది. అధికారుల సహకారంతోనే కంపెనీ యాజమాన్యం వారు ఈ ప్రాంతాన్ని కాలుష్య బారిన పడే విధంగా దోహదం చేస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కెమికల్ వ్యర్థాలను రాత్రి సమయాలలో గాలిలోకి వర్షాలు పడే సమయాలలో నీటిలోకి అధికారుల పర్యవేక్షణ సమయంలో భూమిలో పాతిపెట్టడం, రహస్య ప్రాంతాలకు తరలించడం చేసి ఈ ప్రాంతాన్ని కాలుష్యంగా మారుస్తున్నారని గ్రామస్తులు పేర్కొన్నారు. గతం వారం రోజుల క్రితం వ్యర్థ పదార్థాల ట్యాంకర్ లీకేజీ ఘటనపై సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. కంపెనీవారు ఎంటాకోపన్ అనే కెమికల్ ను తయారు చేసే సమయంలో పిరిడిన్ అనే భయంకరమైన కెమికల్ తో వచ్చే మదర్ లిక్కర్స్ (ఎమ్మెల్స్) ను న్యూట్రలైజేషన్ చేయకుండా వాటర్ లో డైలూట్ చేసి పంపడం వలన కెమికల్ రియాక్షన్ జరిగి ట్యాంకర్‌లో ప్రెజర్ బిల్డప్ అయ్యింది అని వెంటనే ట్యాంకర్ కు ఉన్న మూత లేచిపోవటంతో నురగ తో కూడిన భయంకరమైన దుర్గంధం వెదజల్లడంతో ఆ ప్రాంతం భయంకరమైన వాతావరణం ఏర్పడిందని వారు తెలిపారు. యాసిడ్ తో కూడిన ఆ కెమికల్ వ్యర్థాలను న్యూట్రలైజేషన్ చేయడానికి ఎక్కువ ఖర్చు అవుతుందని కనుక ఆ వ్యర్థాలను అక్రమంగా తరలించేందుకు ప్రయత్నం చేశారని వారు తెలిపారు. ఈ విధంగా అక్రమంగా వ్యర్థాలు తరలిస్తున్న కోహాన్స్ కెమికల్ కంపెనీ యాజమాన్యంపై జిల్లా అధికారులు విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# అపర ఆదిభట్ల, పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి

మచిలీపట్నం మేజర్ న్యూస్ : వారి హరికథ చూస్తే సినిమా చూస్తున్నట్లు ఉండేదని కళాభిమానులు, కళాకారులు బందరు పుర ప్రముఖులు తెలుగు భాషా సాంస్కృతిక సమాఖ్య ఆధ్వర్యంలో సమాఖ్య సహాధ్యక్షులు మడమల రాంబాబు భాగవతార్ నిర్వహణలో జరిగిన ప్రముఖ హరికథకులు-అపర ఆదిభట్లగా పేరుగాంచిన పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రి.సంస్మరణ సభలో గుర్తుకు తెచ్చుకున్నారు. సమాఖ్య అధ్యక్షులు పైడిపాటి రామదేవ్ మాట్లాడుతూ రామా నిన్నే నమ్మినానురా అంటూ కీర్తనను అరగంట పైన గానం చేసే వారని మచిలీపట్నంతో శాస్త్రికి చాలా అనుబంధం ఉందని ఎన్నోసార్లు నేను ఆయన హరికథ విన్నానని తెలియజేశారు. ప్రముఖ న్యాయవాది 'సాహితీ మిత్రులు' అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ మూడవ తరగతి చదివి పద్మశ్రీ వరకు ఎదిగిన గొప్ప హరికథకులు కోట సచ్చిదానంద శాస్త్రి విగ్రహాన్ని అమరావతిలో ఏర్పాటు చేయాలని కోరారు. భావతరంగిణి అధ్యక్షులు భవిష్య కోట సచ్చిదానంద శాస్త్రి పిట్ట కథలను చమక్కులను గుర్తు చేసుకున్నారు.మడమల



రాంబాబు భాగవతార్ కోట సచ్చిదానంద శాస్త్రి బాణీలను కొన్నింటిని గానం చేసి వారి ప్రత్యేకతలను సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి అప్పినేడి పోతరాజు, వెనిగళ్ల వెంకట మహేశ్వర రావు, లంక రాజేష్, బచ్చు నారాయణమూర్తి, జమ్మలమడక శేషశేఖర్ తదితరులు హాజరై అపర ఆదిభట్ల పద్మశ్రీ కోట సచ్చిదానంద శాస్త్రికి ఘనంగా నివాళులు అర్పించారు.

# రఘురామకృష్ణమరాజు బహిరంగ క్షమాపణ చెప్పాలి



నూజివీడు, మేజర్ న్యూస్: నూజివీడు పట్టణంలోని శ్రీనివాసమహల్ సెంటర్ లో మాల యోధుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.,అంబేద్కర్ విగ్రహానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాలయోధుల సంక్షేమ సంఘం కోర్ కమిటీ సభ్యులు చేపత్తిన కోటేశ్వరరావు(మున్నా) మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అందరి ప్రశంసలు పొందిన భారత రాజ్యాంగాన్ని రచించిన, బడుగు, బలహీన వర్గాల జీవితాలలో వెలుగులు నింపిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణమరాజు అంబేద్కర్ చిత్రపటాన్ని తీసివేసిన విధానాన్ని అన్ని వర్గాల ప్రజలు ఖండించాలన్నారు. కాళ్ళ మండలం ఏలూరుపాడు గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తో ఉన్న ఫ్లెక్సీ బ్యానర్ ను చించి వేయడమే కాక, అతని అనుచరులు ఈలలు వేసి చప్పట్లు చరుస్తూ గోల చేసి గేలిచేయడం దారుణమైన చర్యగా పేర్కొన్నారు. ఇలాంటి చర్యలలో రఘురామకృష్ణమరాజు అహంకార స్వభావం బహిర్గతం అయ్యిందన్నారు. తక్షణమే రఘురామకృష్ణమరాజు శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇందుకోసం రాష్ట్ర గవర్నర్ ను కలిసి వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. రఘురామ కృష్ణమ రాజు తన అహంకార పూరిత చర్య పట్ల సిగ్గుపడుతూ బహిరంగ క్షమాపణ చెప్పకపోతే, వారి నివాసాన్ని ముట్టడించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. అనంతరం నూజివీడు పట్టణ పోలీసు స్టేషన్ లో రఘురామకృష్ణమరాజు పై చర్యలు చేపట్టాలని ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మాల యోధుల సంక్షేమ సంఘం కోర్ కమిటీ సభ్యులు రుద్రపాటి ప్రసాద్, నత్త నాగేశ్వరరావు, పిల్లా చరణ్, బుర్రె సుధాకర్, తులిమిల్లి ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : విజయవాడ నగరపాలక సంస్థ సంబంధిత ఫిర్యాదులను ప్రజలు ప్రధమ, జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో దరఖాస్తు చేసుకోగలరని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి సోమవారం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధమ, నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మూడు జోనల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నరని, ప్రజలు ఉదయం పదిగంటల నుండి తమ ఫిర్యాదులను అందజేయొచ్చని ఈ ప్రకటనలో కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు.

## విశేషంగా ఆకట్టుకున్న మంచు శివలింగం



కోడూరు మేజర్ న్యూస్ : కోడూరు తూర్పు వైపునకు చెందిన యువత ఏర్పాటు చేసిన మంచు శివలింగం విశేషంగా ఆకట్టుకుంది. వినాయక చవితి సంధర్భంగా గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గత 15 రోజులుగా నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. శనివారం బొజ్జ గణపతి నిమజ్జనం సందర్భంగా స్వామివారిని గ్రామంలో ఊరేగించారు.దీంతో పాటు ఐస్తో శివలింగాన్ని తీర్చిదిద్ది, ప్రత్యేక వాహనంపై ఊరేగించారు. మంచు కరగకుండా ఏర్పాట్లు చేశారు. ఊరేగింపు అనంతరం గణనాథుడితో పాటు మంచు శివలింగాన్ని కూడా కృష్ణమ్మ వడికి చేర్చారు.

## ఘనంగా సీతారామయ్య జన్మదిన వేడుకలు



నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ : నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ తొర్లికొండ సీతారామయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు నందిగామ నియోజకవర్గ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం



వత్సవాయి, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తుందని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. ఇది మంచి ప్రభుత్వం 3వ రోజు కార్యక్రమం మండలంలో పెద్ద మోదుగు పల్లి గ్రామంలో ఆదివారం ప్రారంభించగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 100 రోజులు ఎన్డీయే పాలనలో సీఎం చంద్రబాబునాయుడు అనేక సంక్షేమ పథకాలతో ప్రజల చేత "ఇది మంచి ప్రభుత్వం" అని అనిపించుకుంటుందన్నారు. అవ్వ తాతల పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000, లక్షలాదిమంది పేదల ఆకలి తీర్చే "అన్న క్యాంటీన్లు", యువత భవిష్యత్తుకు "మెగాడీఎస్సీ" ప్రజల ఆస్తుల భద్రతకు ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ వద్దు,వరద బాధితులను ఆదుకోవడం లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వాలు ఉన్నాయని ప్రజల కోసమే పని చేస్తున్నాయని తెలిపారు. అనంతరం ఎంపీపీ స్కూల్‌లో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమం లో అధికారులు, ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.





## జడ్పీహై స్కూల్లో పారిశుద్ధ్యం, భోజనం అధ్వానం

### హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఆవేదన

**పెడన,మేజర్ న్యూస్ :** బి జి కే జెడ్పిహెచ్ స్కూల్లో విద్యార్థులకు సరైన త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, అలాగే మధ్యాహ్న భోజనం అధ్వానంగా ఉందని విద్యార్థులు ఇంటి వద్ద నుండి క్యారేజీలు తెచ్చుకుంటున్నారని, ఆడపిల్లలకు కావలసినటువంటి టాయిలెట్స్ నిర్వహణ పూర్తిగా అధ్వానంగా ఉందని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర సెక్రటరీ బంగారు రాము ఒక వినతి పత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కు అందించారు. ఈ మేరకు మార్కెట్ యార్డులో గల ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొనటానికి వచ్చిన ఎమ్మెల్యే కాగితకు ఈ వినతి పత్రాన్ని అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఒక విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు.

## గణేష్ నిమజ్జన ఊరేగింపులో ఎమ్మెల్యే



**పామర్రు సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పామర్రు బాపూజీ పేటలో గౌడ రామాలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహ నిమజ్జనం ఊరేగింపు కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమార్ రాజా మాట్లాడుతూ అన్ని పనులకు విఘ్నాలను తొలగించే ఆదిదేవుడైన గణేష్ ని ఊరేగింపులో పాల్గొనడం తనకు ఎంతో సంతోషదాయకమన్నారు. గ్రామస్తులంతా కలిసి కట్టుగా ఎటువంటి అల్లర్లకు తావు లేకుండా ప్రశాంతంగా నిమజ్జనం కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**కృత్తివెన్ను సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల సభ్యత్వ ప్రముఖ్ దాసరి వెంకట శ్రీనివాస్, నియోజకవర్గ కన్వీనర్ పడవల శ్రీరామ కొండలరావు, మండల అధ్యక్షుడు కొక్కిలిగడ్డ యేసు రాజు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున చేపట్టారు. ఆదివారం కృత్తివెన్ను, పడతడిక గ్రామాలలోఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు, జిల్లా ఇన్చార్జ్ ఉన్నమట్ల కబడ్డీ జిల్లా జనరల్ సెక్రెటరీ మురళి నియోజకవర్గం ఇంచార్జ్ కొఠారి మురళీధర్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గుత్తికొండ రాజబాబు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం భారతదేశానికి చాలా అవసరం అని అలాంటి నాయకుడు ఉండటం మన అందరి అదృష్టం అన్నారు. గతంలో కుటుంబ పాలనలో భారతదేశ వెనకబడిపోయిందని మోదీ ప్రధానమంత్రి అయిన తర్వాత భారతదేశాన్ని అగ్రగామిగా నిలిపేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మోడీ దేశాన్ని అగ్రదేశాల సరసన నిలబెట్టారన్నారు. ప్రతి ఒక్కరూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వం కార్యక్రమంలో పాలుపంచుకుని దేశాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లేందుకు మీ వంతు ప్రయత్నం గా సభ్యత్వ నమోదు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు





**పెడన, మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలపరుస్తూ చెప్పిన విధంగా పెన్షన్ను వెయ్యి రూపాయలు పెంచి, దీపావళి కానుక మూడు గ్యాస్ సిలిండలను సంవత్సరానికి అందిస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దుచేసి ప్రజల ఆస్తులను కాపాడైన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని నియోజ కవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం స్థానిక 11వ వార్డులో గల చెంచుల కాలనీని సందర్శించి గడపగ డపకు తిరుగుతూ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాగిత కు స్థానికంగా శిథిలావస్థలో ఉన్న ఇళ్లను స్థానిక మహి ళలు ఎమ్మెల్యేకి చూపించి నూతన గృహ నిర్మాణాలకు చేపట్టాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే స్థానిక మున్సిపల్ కమిషనర్ హౌసింగ్ ఏఈలతో సంప్రదించి శిథిలావస్థలో ఉన్న గృహాలను వెంటనే తొలగించి ఆ స్థానాన నూతన గృహాలు నిర్మాణం అయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మార్కెట్ యార్డులో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పట్టణ టిడిపి అధ్యక్షులు ఎక్కల శ్యామలయ్య అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో మెప్మా విభాగానికి చెందిన డ్వాక్రా గ్రూపు మహిళలు ఏర్పాటుచేసిన స్టాళ్ల ను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో కాగిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలుపుతూ, 40 సంవత్స రాలు సుదీర్ఘ రాజకీయ చరిత్ర గల సీఎం చంద్రబాబు నాలుగోసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రాన్ని సంక్షేమ అభివృద్ధి పథంలోకి తీసు కువెళుతున్నారు. "ఇది మంచి ప్రభుత్వం " ఎందుకంటే సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం " అని ప్రజల చేత అనిపించుకుంటోంది అని స్పష్టం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరాలు తెలియ జేసే కరపత్రాల పంపిణీ, స్టిక్కర్లు అంటించే కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మెగా డీఎస్సీతో 16,437 ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టి నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతుందని అన్నారు. పేదల కో సం రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రూ.5లతోనే ఆకలి తీర్చే 175 అన్న క్యాంటీ న్లను, పింఛన్లు ఒకేసారి రూ.3000 నుంచి రూ.4 వేలు ఇవ్వడం ఒకటైతే... మొదటి నెల ఒక్కొక్కరికీ రూ.7000లు చొప్పున ఒకేరోజు 65.18 లక్షల మందికి ఇంటింటికీ వెళ్లి రూ.4,408 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. స్థానిక సంస్థలకు రూ.1452 కోట్లు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారన్నారు. తదుపరి గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బొడ్డు వేణుగోపాల రావు, జనసేన నాయకులు పంచకర్ల సురేష్, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు, మాజీ టిడిపి కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ ఎం.గోపా లరావు, మెప్మా అధికారులు, తదితరులు ఉన్నారు.

## తిరుమల లడ్డు ప్రసాదం ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలి



**కోడూరు, మేజర్ న్యూస్ :** కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డు ప్రసాదం తయారీ కల్తీ కి గురైందని అలాగే పసువుల యొక్క కొవ్వు నూనెగా నెయ్యిగా తయారుచేసి లడ్డులు తయారీలో వినియోగించడం అటువంటి ఆరోపణలు రావటం అత్యంత దుర్మార్గమైన విషయమని –ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని నిజం యావత్ ప్రపంచం ముందు ఆవిష్కరించవల సిన అవసరం ఉందని వచ్చినటువంటి ఈ యొక్క ఆరోపణల దరిమిలా యా వత్ ప్రపంచం జనాభా యొక్క మనసులో ఎన్నో అనుమానాలు తలెత్తయని కావున ప్రభుత్వం వెంటనే స్పందించి విచారణ జరిపించి దోషులను కటినం గా శిక్షించి ప్రజల మనసుల్లో ఉన్నటువంటి అలజడిని నిర్మూలించడానికి ముందుకు రావాలని భాజపా నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అవని గడ్డ నియోజకవర్గ కో కన్వీనర్ తుంగల వెంకటగిరి మాట్లాడుతూ విచారణ జరిపించి దోషులను కఠినంగా శిక్షించాలని, గతంలో కూడా అనేకమార్లు హిందూ దేవాలయాలలో ఇటువంటి తరహా ఆరోపణలు అనేకం వచ్చాయని అన్యమతస్తులకు హిందూ దేవాలయాలలో ఉద్యోగాలు ఇవ్వడం ద్వారానే ఇటువంటి ఆరోపణలకు వూతం ఇచ్చిందని దేవాదాయ శాఖను తక్షణమే రద్దుచేసి హిందూ దేవాలయాలలో హిందువులకు మాత్రమే ఉద్యోగాలు ఇచ్చి దేవాలయాల యొక్క ఉనికిని హిందువుల మనోభావాలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తక్షణమే తగు చర్యలకు ఉపక్రమించాలని భాజపా నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు మండల బిజెపి అధ్యక్షులు వడుగు నాగబాబు, ఓబీసీ మోర్చా, ఆర్టిఏ సెల్ కన్వీనర్ కొండవీటి రామకృష్ణ, అవనిగడ్డ నియోజకవర్గం కిసాన్ మోర్చా కౌలు రైతు సంఘం కన్వీనర్ భూపతి సుబ్రమణ్యం,అవనిగడ్డ మండల బిజెపి అధ్యక్షురాలు బచ్చు విజయలక్ష్మి,కోడూరు మండల ఉపాధ్యక్షుడు తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మౌన నిరసన



**నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్:** తిరుమల వెంకటేశ్వర స్వామి గుళ్ళో జరిగిన లడ్డు ప్రసాద అపచారం పట్ల గత ప్రభుత్వ సమయంలో హిందూ దేవాలయాల పట్ల హిందూ ధర్మం పట్ల జరిగిన అమానుష చర్యల కు బాధ్యులను శిక్షించాలని నెహ్రూ నగర్ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థాన కమిటీ దేవాలయ ప్రాంగణ ఎదురుగా మౌన నిరసన తెలిపారు.దేవాలయాల ఆస్తులు పక్క మతాలకు పంచడం ప్రభుత్వ వినియోగాలకు వాడుకోవటం కనీస బాధ్యత లేకుండా చేసిన పనుల పట్ల ఎంతో సహనంతో ఓపికతో ఉండే హిందూ దేవుళ్ళు కూడా క్షమించరానంత నేరం చేసిన ప్రభుత్వంలో ఉన్నటువంటి వారిని శిక్షించా దని కాబట్టే హిందూ దేవుడి దేవతల పట్ల అవమాన కరంగా ప్రవర్తించే వ్యక్తులు తెలుసుకోవాలని రథాలు తగలబెట్టడం దేవుడు ఆస్తులు కొల్లగొట్టడం లాంటి సంఘటనల ద్వారా హిందూ దేవుళ్ళని అవమానిస్తూ ఇతర మతాలకు కొమ్ముగాసేటువంటి వాళ్ళకి భగవంతుడు బుద్ధి చెప్తాడని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నకరికంటి విశ్వేశ్వరరావు, కార్యదర్శి పులిపాటి వాసు కోశాధికారి గద్దె మధు, కేదార్నాథ్ శర్మ,కొల్లూరు వెంకటేశ్వరరావు,కొంగర దుర్గాప్రసాద్ వెంకట్ నారాయణ,రాటకొండ రాధాకృష్ణ చలువాది శీను, కొప్పు సాయి మహంకాళి భాస్కరరావు, అర్చకులు యోగానందాచార్యులు, వాచ్మెన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి గస్తీ ముమ్మరం

**నేర నియంత్రణ, రహదారి ప్రమాదాల నియంత్రణకు అనేక చర్యలు చేపట్టిన కృష్ణా జిల్లా పోలీసులు**







**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు ఆదేశాలతో రాత్రివేళ పకడ్బందీగా గస్తీ విధులు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా నైట్ రౌండ్స్ ఆఫీసర్స్ నిరంతరం బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, ప్రార్థన మందిరాలు, ఏటిఎంలు, వ్యాపార సముదాయాల వద్ద సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించాలని సూచించారు.

హైవేలలో డయల్ 100, హైవే మొబైల్స్ వాహనాల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా నిద్రమత్తులో రోడ్డు ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు ఫేస్ వాష్ చేసుకుని వెళ్ళేవిధంగా వాష్ అండ్ గో నిర్వహించి వారికి అవగాహన కల్పించడం చేసినారు. అదేవిధంగా వారి బీట్ ఏరియాలో ఉన్న నేర చరిత్ర గల వారిని తనిఖీ చేస్తూ వారి కదలికలపై నిఘా ఉంచడం జరుగుతుంది. అనుమానిత వాహనాల తనిఖీలు నిర్వహణ, వాహన రికార్డ్స్ పరిశీలన, ప్రయాణికులను తనిఖీ చేసి అనుమానిత వ్యక్తుల వివరాలు, వారి వేలిముద్రలు సేకరించి దొంగతనాలు జరగకుండా,శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా, నేర నియంత్రణకు జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకుంటున్నారు.

# ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో టీడీపీ నాయకులు





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం మండలం పెద్దకరగ్రహరం, చిన్నకరగ్రహరం పంచాయతీలల్లో జరిగిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నా కృష్ణా జిల్లా తెలుగురైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుంచె నాని, క్లస్టర్ ఇంచార్జి తలారి సోమశేఖర్... ఈ సందర్బంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి 100 రోజులు అయినా సందర్బంగా 100 రోజులలో ఈ ప్రభుత్వ పాలన ప్రజల మన్నలను పొందిందాన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయినాక మెగా డి యస్ సి, పెన్షన్ నగదు పెంపు, అన్నా క్యాంటీన్ పునరుద్దరణ, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, విపత్తులో ప్రజలకు కొండంత అండగా ఉండటం లాంటివి చాలానే చేయటమే గాక గత ప్రభుత్వం దిగజా ర్చిన వ్యవస్థలను కూడా సరైన దారిలో పెట్టి ప్రజలకు జవాబుదారితనంగా ఉంటామన్నారు.ప్రభుత్వ పాలనపై ప్రజలు పూర్తి సంతృప్తి వ్యక్తంచేస్తు న్నారన్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాల కరపత్రాలను, స్టికర్లను ఇంటింటికి అందచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిన నాగరాజు,పరసా వడ్డీకాసులు,తోట భాస్కరరావు, నాగుల్ మీరా, సంధ్యారాణి, కొనకళ్ళ నాగరాజు, పంచకర్ల శివాజీ, బొర్రా రాము, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ జిల్లా శాఖ సమావేశం



**పెడన, మేజర్ న్యూస్ :** ప్రైవేటు పాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చారని అప్స అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వి సుబ్రహ్మణ్య రాజు తెలిపారు. ఈ మేరకు ఏపీ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ సమావేశం ఆ శాఖ అధ్యక్షుడు అనుమకొండ గౌరీ ప్రసాద్ అధ్యక్షతన పట్టణంలోని స్థానిక విశ్వ భారతి హై స్కూల్లో జరిగింది. ఈ సమావేశంలో సుబ్రహ్మణ్య రాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు శాశ్వత ఫైర్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు ప్రభుత్వం అంగీకరించిందన్నారు. శాశ్వత ఫైర్ సర్టిఫికెట్లు పొందడానికి ప్రభుత్వం విధించిన నియమాలను పాటించవలసి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు వి సుందర్ రావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలోని విద్యార్థులకు తల్లికి వందనం ఇస్తామని ప్రకటించడం ద్వారా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని ప్రశంసించారు.ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపు రెన్యువల్ అంశాలపై నిర్వాహకులను గురి చేయవద్దని ఉన్నతాధికారుల సమావేశంలో నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారని ఆయన గుర్తు చేశారు.అసోసియేషన్ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కొమ్మారెడ్డి కిషోర్ పదో తరగతి సిలబస్ పై జిల్లా అధ్యక్షుడు గౌరీ ప్రసాద్ దసరా సెలవులపై మాట్లాడారు, కాగా వరద బాధితుల సహాయార్థం అప్స జిల్లా శాఖ ఎనిమిది లక్షల రూపాయల విరాళం సేకరించింది ఈ విరాళాన్ని డ్రాఫ్ట్ రూపంలో జిల్లా అధ్యక్షుడు అనుమకొండ గౌరీ ప్రసాద్కు అందజేశారు.

గౌరీ ప్రసాద్ ఈనెల 26న విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అసోసియేషన్ ప్రతినిధులు కొంతమందిని తీసుకుని అందిస్తానని తెలిపారు. సమావేశ అనంతరం అప్స సభ్య పాఠశాలల అధినేతలను గౌరీ ప్రసాద్ శాలువాలతో జ్ఞాపికలతో సత్కరించారు. తదనంతరం అప్స న్యూస్ బుల్ టెన్ ఆవిష్కరించారు. అప్స నాయకులు బాబు జాన్ కెన్ జాన్, అజ్మతుల్లా ఖాన్,సిహెచ్ఎస్ఎన్ రాజు, కట్ట ప్రభాకర్,కొడుకుల మోహన్రావు, కొలవెన్ను దిలీప్ కుమార్,బత్తిన హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఎలమందయ్య, మోక్షం నందన రావు జ్ఞాపకార్థం పేదలకు సహాయం



**పెడన, మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవ సేవ అన్న స్ఫూర్తి అనుసరించి దాతలు ముందుకు వచ్చి పేదలకు ఉదారంగా సాయం అందించాలని మున్సిపల్ మాజీ చైర్మన్ బండారు ఆనంద ప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆల్ ఇండియా వివర్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కీర్తిశేషులు నున్న ఎలమందయ్య మోక్ష నందన రావు జ్ఞాపకార్థం కుమారుడు రమేష్ త్రివేణి దంపతుల పేదలకు వ్యత్యావసర సరుకులు ఉచితంగా ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారు మాట్లాడుతూ పెద్దలు ఎల్లమందయ్యా మోక్షానందనరావు జ్ఞాపకార్థం అతని కుమారుడు స్థానిక పట్టణంలో గల శ్యామ లాంబ తల్లి ఆలయంలో పేదలకు వృద్ధులకు ఒంటరిలకు బియ్యం తో పాటు నిత్యవసర సరుకులు ఉచితంగా పంపిణీ చేయటం వారి ఉదార స్వభావానికి నిదర్శనం అన్నారు. ఇలాంటి దాతలు ముందుకు వచ్చి పట్టణం లో గల పేదలకు సహాయం చేయాలని కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదు కోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పిచ్చుక ఫణి కుమార్, ఆకురాతి జనార్దన్ రావు, కట్ట హేమ సుందర్ రావు, బల్ల సాంబశివరావు, నున్న ప్రసాద్, పేరిశెట్టి నాగ రవి, తదితరులు పాల్గొన్నారు.

## పీజీ వైద్య విద్య మన హక్కు, పోరాటమే మన దిక్కు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుల సంఘం ఆదేశాలు అనుసరించి 3వ రోజున కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద జీఓ నెంబర్ 85ని రద్దు చేయాలని నినాదాలు చేస్తూ వైద్యులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ జీఓ నెంబర్ 85 వల్ల సర్వీసెస్ చేస్తున్న వైద్యులు నష్టపోతున్నారు. అని, పీజీ వైద్య విద్య తమ హక్కు అని, తమకు న్యాయం చేయాలంటూ నినాదాలు చేశారు.రేపు చలో విజయవాడ కార్యక్రమం కి హాజరు అవుతున్నట్లు తెలిపారు.ఈ.కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ సభ్యులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## మనోభావాలు దెబ్బతినేలా కూటమి నేతల వ్యాఖ్యలు



**కోదూరు, మేజర్ న్యూస్ :** సభ్యసమాజంలో ప్రజలతో ఎన్నుకోబడిన ప్రభుత్వాలు ప్రజల మనోభావాలతో రాజకీయాలు చేయడం సమంజసం కాదు.. వేంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదంలో కల్తీ జరిగిందని, నాణ్యత లేని పదార్థాలు వాడారని మాట్లాడటంతో భక్తులందరూ ఉలిక్కిపడ్డిన్నారని, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. స్వామి వారి దేవాలయ ఈవో ఒకమాట చెప్తాడు.. ముఖ్యమంత్రిచంద్రబాబు ఇంకో మాట చెప్తాడు ఏంటిది? ప్రశ్నించారు.. రాష్ట్రంలో, కేంద్రంలో మీ కూటమే అధికారంలో ఉంది విచారణ చేపించి నిజాలు తేల్చండి.. దేవుడితో ఆటలాడకూడదు. కూటమి నాయకులు వ్యాఖ్యలు తీవరంగా ఖండించారు.. కూటమి ప్రభుత్వం అధికారంచేపట్టి,వంద రోజులు పూర్తి,ఎన్నికల లో ప్రజలు ఇచ్చిన హామీలు ఏమిన్నా నెరవేర్చారా?కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు.. వైసీపీ రైతు విభాగం సీనియర్ నాయకులు కడవకోల్లు నరిసింహారావు మాటలాడుతూస్వామి వారి లడ్డూ ప్రసాదం రాజకీయంచేసి లబ్ది పొందాలనిచూడటంమంచి పద్ధతి కాదని అన్నారు.. భక్తులు మనోభావాలు దెబ్బతినే విధంగా కూటమి నాయకులు వ్యాఖ్యలు చేయటం,, ప్రతిపక్ష నాయకులు దిష్టిబొమ్మలు తగలటం మీనాయకులు కు వెన్నాతో పెట్టిన విద్య.. తీర ప్రాంత గ్రామాల్లో సాగు భూములకు సాగునీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, ముందు రైతు పరిష్కరించాలని అధికార పార్టీ నాయకులకు హితవు పలికారు.



## చేనేత పద్మశాలి సంఘం ఎమ్మెల్యే సౌమ్యకు వినతి

**నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్:** నియోజకవర్గ చేనేత పద్మశాలి సేవా సంఘం సమావేశం నందిగామ రైతు పేటలోని కంచర్ల సుబ్బారావు భవనం ( యుటిఎఫ్ భవన్ ) ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశములో చేనేత వృత్తి చేసేవాళ్ళు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి అధికారులకు సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రము ఇవ్వ వలెనని నిర్ణయించడమైనది. ప్రతి ఒక్కరు వారంలో ఒక రోజైనా చేనేత వస్త్రములు ధరించాలని తద్వారా చేనేత వృత్తి కళాకారులను ఆదుకున్నట్లు అవుతుందని ఆ కల అంతరించిపోకుండా కాపాడుకున్న వాళ్ళం అవుతామని ఈ సందర్భంగా అధ్యక్షుడు తుమ్మ జగన్నాధం సభ్యులకు పిలుపునిచ్చారు. అనంతరం నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కి నందిగామలో పద్మశాలి చేనేత కుల బాంధవులకు కమ్యూనిటీ బిల్డింగును నిర్మించుటకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ చేనేత పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తుమ్మ జగన్నా థం,కోశాధికారి బిట్ర సుబ్బారావు గౌరవ అధ్యక్షులు చలమల సత్యనారాయణ, కార్యదర్శి జి వెంకటేశ్వరరావు, జి.శివ, గడ్డం లక్ష్మీనారాయణ, చిన్న ం నరసింహారావు, దామెర్ల నాగరాజు, మహేశ్వర వెంకటేశ్వరరావు,పులిపాటి నరసింహారావు, లక్ష్మీనారాయణ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

### స్టేషన్ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయడం ద్వారా

## బాధితులకు త్వరితగతిన న్యాయం

### జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర రావు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర రావు ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్లోని ప్రతి రికార్డు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ బాధితులకు త్వరితగతిన న్యాయం చేకూర్చే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ లలో ఎస్ హెచ్ఓలు తమ సిబ్బందితో కలిసి స్టేషన్లో నిర్వహిస్తున్న రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తున్నారు. కేసు డైరీలు, స్టేషన్ రికార్డులను అప్డేట్ చేయడం ద్వారా పెండింగ్ కేసులలో విచారణను త్వరితగతిన కంప్లీట్ చేసి సదరు రికార్డులను కోర్టుకు సమర్పించడం ద్వారా బాధితులకు త్వరితగతిన న్యాయం అందుతుంది. అదేవిధంగా సస్పెక్ట్, హిస్టరీ, రౌడీషీట్ కలిగి ఉన్న వారిని పోలీస్ స్టేషన్కు పిలిపించి. ఎప్పటికప్పుడు ఫోటోలతో అప్డేట్ చేసి వారి యొక్క స్థితిగతులు, కదిలికలపై నిఘా ఉంచడం ద్వారా నేరాలను అరికట్టడం జరుగుతుంది.

## కల్తీ నెయ్యి దోషులను శిక్షించాలి




**మొవ్వ (సెప్టెంబరు 22) మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డు ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నా దోషులను కఠినంగా శిక్షించాలంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆదివారం మండల కేంద్రమైన మొవ్వ లో ర్యాలీ నిర్వహించి తిరుమల పవిత్రతను కాపాడాలని, లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడుతున్న కారకులను కఠినంగా శిక్షించాలంటూ తెలుగుదేశం పార్టీ శ్రేణులు నినాదాలు చేశాయి. తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడటం చాలా హేయమైన, దుర్మార్గమైన చర్యని పలువురు తెలుగుదేశం పార్టీ శ్రేణులు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని కఠినంగా శిక్షించి తిరుమల పవిత్రతను కాపాడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# దేశ చరిత్రలోనే తొలిసారి 64 లక్షల రూపాయల పెన్షన్స్





**జగ్గయ్యపేట,సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించి ప్రజల ఆకాంక్షలకు, అవసరాలకు అనుగుణంగా టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ప్రభుత్వం పనిచేస్తూ, అధః పాతాళానికి పడిపోయిన రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు అడుగులు వేస్తు సంక్షోభంలోనూ సంక్షేమం అందించి, అభివృద్ధికి రెక్కలు తొడిగి, మొదటి 100 రోజుల్లోనే 'ఇది మంచి ప్రభుత్వం' అని ప్రజల చేత అనిపించుకుంటోంది కూటమి ప్రభుత్వం. చిల్లకల్లు గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన మూడో రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీమంత్రి నెట్టెం శ్రీరఘురామ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా నెట్టెం రఘురామ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లు ఒకేసారి రూ.1,000 పెంచి 1వ తేదీనే ఇళ్ల వద్ద రూ.4వేలు ఇవ్వడం జరిగింది. బకాయిలు రూ.3వేలు కూడా కలిపి రూ.7వేలు పెన్షన్ ను 64లక్షల మందికి పైగా ఇవ్వడం దేశ చరిత్రలో తొలిసారి. అదేవిధంగా రాష్ట్రంలో మొదటి పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టింది నందమూరి తారక రామారావు అని ఆ తర్వాత 2014లో వచ్చిన చంద్రబాబు నాయుడు పెన్షన్ 2000 రూపాయలు చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పేదవారి ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 203 పైగ అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఎంతోమంది ఆకలి తీర్చి ఆంధ్రప్రదేశ్ ని అన్నపూర్ణగా మార్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రైవేట్ ఆస్తుల్ని కొల్లగొట్టాలని వైఎస్ జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిలింగ్ యాక్టు తీసుకు వస్తే ప్రజల తీవ్ర ఆవేదనను అర్థం చేసుకుని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి వచ్చిన వంద రోజుల్లోనే రద్దు చేసి ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించారు. గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి బొమ్మలతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తే ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాజముద్రలతో పంపిణీ చేసి ప్రజలకు శాశ్వత పట్టాదారు పుస్తకాన్ని కల్పించారన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్లకు ఒకటో తారీకు జీతాలు వేసి వారి సంతోషంలో భాగస్వామ్యం అయిందని ఈ సందర్భంగా తెలియజేశారు. గత ప్రభుత్వ దోపిడీలపై 7 శ్వేతపత్రాలు విడుదల చేసి మైనింగ్, ఎక్సైజ్ ఉన్నతాధికారుల సస్పెన్షన్లు చేసి అవినీతిపై చంద్రబాబు నాయుడు, కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఉచిత ఇసుక విధానాన్ని ప్రవేశపెట్టి అర్హులైన వారందరికీ ఉచితంగా ఇసుక పంపిణీ చేసి ఈ ప్రభుత్వం చరిత్ర సృష్టించిందని ఈ సందర్భంగా కొనియాడారు. ప్రజల వద్దకే పాలన అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి లోకేష్ 50 వేలకు పైగా అర్జీల స్వీకరించి వాటి సమస్యకు పరిష్కారం చూపి ప్రజల మొహంలో ఆనందానికి కారణమయ్యారని ఈ సందర్భంగా ప్రశంసలు కురిపించారు. కూటమి ప్రభుత్వంలో జనసేన అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి మంత్రులు అద్భుతమైన పనితీరుతో రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపిస్తున్నారని ఈ సందర్భంగా ప్రశంసలు కురిపించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలకు కరపత్రాలను, స్టిక్కర్లను ఇంటికి అతికించి, ఈ వంద రోజుల్లో ప్రభుత్వం సాధించిన విజయాలు, తీసుకున్న ప్రజాహిత నిర్ణయాల గురించి ప్రజలకు రఘురామ్ వివరించి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుని వారికి ఏం కావాలో అడిగి అధికారులకు పరిష్కరించమని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, తాళ్లూరి వెంకటేశ్వర్లు, రావూరి విశ్వనాథం, గద్దె రాజలక్ష్మి కారుపాటి నాగేశ్వరావు (డేవిడ్), రావూరి శ్రీను, ముత్తినేని అశోక్, రజిని అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి శుక్లముల వైద్యశిబిరం




**చల్లపల్లి, సెప్టెంబరు 22, మేజర్ న్యూస్ :** చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శుక్లముల వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో డాక్టర్ మోహనరావు 55 మందికి పరీక్షలు నిర్వహించి 23 మందికి శుక్లముల ఆపరేషన్లు అవసరమని నిర్ణయించారు. వీరికి విజయవాడలోని అమరావతి హాస్పటల్లో ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. కొల్లిపర విష్ణుతేజ జ్ఞాపకార్థం తండ్రి కొల్లిపర నరేంద్ర శిబిరానికి సహకారం అందించగా, వరదా రాజ శేఖర్, దేసు జయలక్ష్మి, దింటకుర్తి జ్యోతి, మలిశెట్టి చెంచురాములు, జూపూడి కిరణ్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గోళ్ల ద్రోణ పూర్ణచంద్రరావు, నంబూరి కుసుమకుమారిలు శిబిరాన్ని పర్యవేక్షించి సేవలు అందించారు.

## 27న మోపిదేవిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



**చల్లపల్లి,మేజర్ న్యూస్ :** దివిసీమ గాంధీ మండలి వెంకట కృష్ణారావు వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మోపిదేవి సబ్ బ్రాంచ్, గ్రామీణ యువజన వికాస సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీ ఉదయం 9గంటలకు మోపిదేవిలో స్వచ్ఛంధ రక్తదాన శిబిరం నిర్వహించనున్నారు. స్వచ్ఛంధ రక్తదాన శిబిరం పోస్టర్ను శనివారం రాత్రి చల్లపల్లి పంచాయతీ కార్యాలయంలో ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్లవిష్కరించారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ టిఎస్ఎస్.బాలాజీ, జిల్లా కార్యదర్శి భవిరి శంకర్ నాథ్, కోశాధికారి కొండపల్లి రాంబాలాజీలతోపాటు మోపిదేవి బ్రాంచ్ చైర్మన్ యర్రంశెట్టి సుబ్బారావు, వైస్ చైర్మన్ రిమ్మనపూడి సుబ్రహ్మణ్యం, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి, నాగాయలంక చైర్మన్లు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, భోగాది శివ విష్ణువర్ధన్, ఎండి.ఏకె. జిలానీ తదితరులు పాల్గొన్నారు.



## నాసిరక పదార్దాలు వాడితే సహించేదే లేదు

### ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**పెనుగంచిప్రోలు,సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :** తిరుమల స్వామివారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కలకలం రేగడంతో ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల ప్రసాదాల తయారీపై దృష్టి సారించింది. ఈ క్రమంలో శ్రీ గోపయ్య సమేత తిరుపతమ్మ ఆలయంలో లడ్డూ తయారీకి వినియోగించే పదార్థాలను స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పరిశీలించి నెయ్యి, జీడిపప్పు, శనగపిండి నాసిరకంగా ఉన్నట్లు తెలపటం కలకలం రేపింది. మిగిలిన సరకుల నాణ్యత నిర్ధారణ చేయాలని ఎమ్మెల్యే తాతయ్య అధికారులను ఆదేశించారు. దేవాలయాల్లో ప్రసాదాల తయారీకి ఆవునెయ్యి వినియోగిస్తారు. ప్రముఖ ఆలయాలకు ఏళ్లతరబడి ప్రముఖ సంస్థలు నెయ్యి సరఫరా చేస్తున్నాయి. కానీ గత ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రివర్స్ టెండరింగ్ పేరిట వారందరినీ పక్కన పెట్టేసింది. తమకు నచ్చిన వారికి కాంట్రాక్టులు కట్టబెట్టడం తో గుత్తేదారులు నాసిరకం నెయ్యి, సరుకులు సరఫరా చేస్తున్నా అధికార యంత్రాంగం ప్రశ్నించలేని పరిస్థితి ఇక్కడ నెలకొంది. తిరుమల ఘటన బయటపడిన తర్వాత జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) తనిఖీలు చేపట్టి నెయ్యి, జీడిపప్పు శనగపిండి నాసిరకం ఉన్నట్లుగా గుర్తించారు. అధికారులను వీటిపై దృష్టి పెట్టి కాంట్రాక్టర్లకు తగు సూచనలు చేసి పర్యవేక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

## గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు





గన్నవరం(ఉంగుటూరు), సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం ఉంగుటూరు మండలం ఇందుపల్లి, మానికొండ గ్రామాల్లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి 100 రోజులు పరిపాలలో కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించి అమలు పరిచిన సంక్షేమ పథకాలు గూర్చి వివరించి మంచి ప్రభుత్వం స్టిక్కర్‌ను అంటించారు. నేరుగా గ్రామస్తులు అడిగి స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకునీ... తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ సంక్షే భంలోనూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తుందని చెప్పారు. ఒకటో తారీఖునే వృద్ధులు వికలాంగులకు పింఛన్లు, ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలను అందించగలుగుతున్నామని వివరించారు. పేద ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టబడి ఉందని స్పష్టం చేశారు. ప్రగతి దిశగా అడుగులు వేస్తున్నామని ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమత్తుల కై ప్రణాళిక జరుగుతుందని త్వరలోనే అన్ని రోడ్లను బాగు చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ మండల పరిషత్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ఎమ్మార్వో విమల కుమారి, టీడీపీ నేతలు ఇందుపల్లి యోహాను, కొలవెటి నాగ బాబు, రవి, నూతక్కి బెనర్జీ, చల్లగుళ్ళ లక్ష్మణరావు, ఉయ్యూరు మురళి, ఎలమంచిలి దినేష్, చింత వాసు, అరికట్ల రవికుమార్, బెజవాడ నాగేశ్వర రావు, ఎడ్ల పల్లి సాయి బాబు, అజీజ్ కూటమి నేతలు కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రఘురామకృష్ణ రాజుపై వెంటనే చర్యలు తీసుకోవాలి

### కృత్తివెన్ను బంటుమిల్లి దళిత సంఘం నాయకులు

కృత్తివెన్ను సెప్టెంబర్ 22 మేజర్ న్యూస్ : ఉండి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు అంబేద్కర్ బ్యానర్ ని తొలగించిలోకు నిరసనగా దళిత సంఘాల నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల వ్యాప్తంగా దళితులు అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసనలు చేపట్టారు. రఘురామ కృష్ణం రాజును తెలుగుదేశం పార్టీ నుండి సస్పెండ్ చేయాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రఘురామకృష్ణరాజు ప్రవర్తన చాలా హేయమైనదిగా ఉందని అలాంటి నాయకుడు సమాజంలో చీడపురుగు లాంటివాడిని ఎమ్మెల్యేగా పనికిరాడని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించడం అది దేశానికే అవమానంగా భావించాలన్నారు. రఘురామకృష్ణరాజు డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. తన అహంకారంతో మాట్లాడుతున్న తీరు చూస్తుంటే బాధేస్తుందన్నారు రఘురాం కృష్ణంరాజు ప్రవర్తించిన తీరును అందరు ఖండించాలని పిలుపునిచ్చారు. రఘురామకృష్ణ రాజు పై చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు దళితులు పాల్గొన్నారు.



## సత్ప్రవర్తనతో మెలగండి

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు

### క్రిమినల్ కేసుల్లో పాల్గొంటే నగర బహిష్కరణ చేస్తాం

### షీటర్లతో కౌన్సిలింగ్ లో సౌత్ జోన్ ఏసీపీ యు.బంగారు రాజు

కృష్ణలంక, మేజర్ న్యూస్: పోలీస్ స్టేషన్‌ని సౌత్ జోన్ ఏసీపీ యు.బంగారు రాజు సందర్శించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం హాజరు అయ్యే షీట్ హోల్డర్‌లకు అందరికీ కౌన్సిలింగ్ ఇచ్చి హెచ్చరించారు. కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో గల షీట్ హోల్డర్ లు అందరూ ఏ విధమైన దుందుడుకు చర్యలకు గాని, గొడవలకు గాని పాల్గొన రాదని, సత్ప్రవర్తనతో మెలగాలని, శాంతి భద్రతలకు విగాథం కలిగించే చర్యలకు పాల్పడడం, ఎటువంటి క్రిమినల్ కేసులలో ఇన్వాల్‌మెంట్ అవ్వరాదని, ఒక వేళ ఎటువంటి క్రిమినల్ కేసులలో ఇన్వాల్‌మెంట్ ఉన్న ఎడల తీవ్రమైన పరిణామాలు ఉంటాయని జాగ్రత్తగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని ఉపేక్షించేది లేదని, నగర బహిష్కరణ చేస్తామని షీట్ హోల్డర్ కౌన్సిలింగ్ నిర్వహించి హెచ్చరించారు.

## పట్టభద్రులందరూ ఓటు నమోదు చేసుకోవాలి



నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి అభ్యర్థి పూనూరు గౌతమ్ రెడ్డి,నందిగామ మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణ గుంటూరు జిల్లాలో పట్టభద్రుల నియోజకవర్గం శాసనమండలి అభ్యర్థిగా నన్ను మన ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిపాదించారని తెలియజేశారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను, కలవడానికి అన్ని నియోజకవర్గాలు పర్యటిస్తున్నానని అన్నారు. అందులో భాగంగానే శని వారం నందిగామలో మాజీశాసనసభ్యులు జగన్మోహన్ రావు తో కలిసి మీతో సమావేశం అవడం జరిగిందని అన్నారు.కావున నా యకులందరూ గ్రామా ల్లోని పట్టభద్రుల యొక్క ఓట్లు నమోదు చేపించాలని కోరారు. చంద్రబాబు నాయుడు అమలు కానీ అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజ లను మోసం చేసి గెలిచారే తప్ప ప్రజల్లో వాళ్లకు బలం లేదు అని అన్నారు. ఈ వంద రోజులు వారి పరిపాలనలో పెన్షన్లు పెంపు తప్ప చేసింది ఏమీలేదని ఎన్నికల హామీ అయిన సూపర్ సిక్స్ ను గాలికి వదిలేశారని పేర్కొన్నారు. జగన్మోహన్ రావు మాట్లాడుతూ గ్రామాల్లో నాయకత్వం పటిష్టంగా ఉందని కావున నాయకులందరూ కలిసి పనిచేసి గౌతమ్ రెడ్డి గెలుపు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వందరోజుల పాలనపై వీరస్వామి కరపత్రాల పంపిణీ



నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: రాష్ట్ర తెలుగుదేశం పార్టీ, విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య ఆదేశానుసారం నందిగామ మండలం కేత వీరుని పాడు గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో నాయకులు, అధికారులతో కలిసి టిడిపి మండల అధ్యక్షులు వీరాస్వామిన్ పాల్గొన్నారు. ఇంటింటికి 100 రోజుల్లో జరిగిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల కరపత్రలను ప్రజలకు అందించారు.ఈ సందర్భంగా వీరంకివీరా స్వామిన్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిందని, గత 5 ఏళ్లలో కని పించని మార్పు ఈ వంద రోజుల్లో కనిపిస్తోందన్నారు.గతంలో ఉన్న 3 వేల పింఛనును వృద్ధులకు 4 వేలు, దివ్యాంగులకు 6 వేలు చేసిన ఏకైక ముఖ్య మంత్రి చంద్రబాబు అని కొనియాడారు. ప్రతి నెలా 1వ తేదీనే పింఛను అందిస్తూ వారిని ఆదుకుంటున్నారని వీరాస్వామిన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేత వీరుని పాడు సీనియర్ నాయకులు, విజయ డైరీ డైరెక్టర్ నెలకుదుటి నాగేశ్వరరావు, కూటమీ నాయకులు,అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అరాచకానికి ఆది.. అంతం వైయస్ జగన్

నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం 11వ డివిజన్ పరిధిలో "ఇది మంచి ప్రభుత్వం" పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అడ్డగోలుగా వ్యవహరించి నందిగామ ను నాశనం చేశారన్నారు. గతంలో మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన వ్యక్తి చివరకు పశు సంవర్థక శాఖకు బదిలీ అయ్యారని, ఇప్పుడు ఆయన బాధ్యతలు నిర్వహిస్తారా లేదా రాజీనామా చేస్తారా సవాల్ విసిరారు. గతంలో ఇతను అధికారి కంటే వైసీపీ కార్యకర్తగా వ్యవహరించి నందిగామను సర్వనాశనం చేసి అభివృద్ధికి దూరం చేశారని మండిపడ్డారు. ప్రజల మౌలిక అవసరాలపై కూటమి ప్రభుత్వం దృష్టిపెడుతుందని, విగ్రహాలను అటు ఇటు మార్చే పని కూటమి ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. గతంలో మొండితోక వసూల్ బ్రదర్స్ లేని మంద పడకల ఆసుపత్రి, కేంద్రీయ విద్యాలయం గురించి మాయమాటలు చెప్పారని నేడు భూతద్దాలు వేసిన వాటి జాడ లేదన్నారు. అదే కూటమి ప్రభుత్వం వంద రోజుల్లోనే పంచాయతీలకు నిధులిచ్చి గ్రామాల అభివృద్ధికి కృషి చేసిందన్నారు. అలాగే పింఛనదారులకు పింఛన పెంచిందని, ఉద్యోగుల కు ఒకటోతారీఖునే జీతాలు అందిస్తోందని, నిరుద్యోగులకు మెగా డీఎస్సీ విడుదల చేసిందని, పేదల ఆకలి తీర్చేందుకు రూ.5కే భోజనం పెట్టేందుకు అ న్నాక్యాంటీన్లను ప్రారంభించిందని తెలిపారు. ఇక దీపావళి నాటికి ఉచిత



గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో అమరావతి ప్రజా రాజధానిగా విరాజిల్లాబోతుందని స్పష్టం చేశారు. అధిక వర్షాలు వరదల కారణంగా నందిగామ నియోజకవర్గంలో స్వచ్ఛంద కార్యక్రమాలు చేపట్టిన ప్రతి ఒక్కరిని వారితోపాటు సహకరించిన అధికారులందరికీ సౌమ్య ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో చేసుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న కుటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విజయ్‌ని పరామర్శించిన తంబళ్లపల్లి రమాదేవి



నందిగామ, సెప్టెంబర్ 22, మేజర్ న్యూస్ :కీసర గ్రామం లో వినాయక నిమజ్జనం సందర్భంగా యర్రగొర్ల విజయ్ మీద జరిగిన దాడి వల్ల ఇబ్బంది పడుతున్న కుటుంబ సభ్యులను జనసేన పార్టీ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి పరామర్శించారు. ఈ కేసు పైన,చర్యలుతీవ్రంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులను ఆదుకున్న కస్టమ్స్, జీఎస్టీ అధికారులు

## 12 లక్షల విలువైన నాలుగు లారీల వస్తు సామాగ్రి పంపిణీ వరద




**విజయవాడ,మేజర్ న్యూస్ :** ప్రభావిత ప్రాంతాల్లో రెండు రోజులు పాటు నిరంతర సేవలు అందించి, ముంపు నుండి బాధితులను కాపాడిన కస్టమ్స్, జి.ఎస్.టి అధికారులు ఇప్పుడు అదే బాధితులకు అండగా నిలుస్తూ, సాయం చేసేందుకు ముందుకు వచ్చారు. కేంద్ర కస్టమ్స్, జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో.. ఆశాఖ అధికారులు ఆదివారం విజయవాడలోని పలు ముంపు ప్రాంతాలలోని బాధితులకు నాలుగు లారీల సరుకును వస్తు, వస్త్ర రూపేణా అందచేసారు. ఆటోనగర్ కస్టమ్స్ రాష్ట్ర కార్యాలయం వద్ద రిలీఫ్ కిట్లతో కూడిన నాలుగు వాహనాలకు కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి ఆదివారం జెండా ఊపి, ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ వరద బాధితులకు సాయం అందించేందుకు ' బాక్స్ ఆఫ్ కైండ్ నెస్ ' అనే కార్యక్రమం ద్వారా ఎనిమిది రోజుల పాటు ఎ.పి లోని పలు కస్టమ్స్, జీఎస్టీ శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాల ద్వారా ఎన్నోనో విలువైన వస్తు సామాగ్రి, నిత్యావసర సరుకులు, పలు రకాల వస్త్రాలు సేకరించామన్నారు. ఈ సేవలో బాధితుల కోసం పన్నెండు లక్షల విలువైన, పద్నాలుగు వం దల రిలీఫ్ కిట్‌లు రూపొందించబడ్డాయని, వీటిని విజయవాడలోని కండ్రిక, వైయస్ఆర్ కాలనీ, వాంబే కాలనీ, రాజీవ్ నగర్ ప్రాంతాలలోని పేద కుటుంబాలకు అందచేస్తున్నట్లు తెలిపారు. బాధిత కుటుంబాలను తమ సిబ్బంది ద్వారా ముందుగానే గుర్తించి, వారికి ముందుగా టోకెన్లు ఇవ్వడం వల్ల పంపిణీ సజావుగా జరుగుతుందన్నారు. స్వచ్ఛా భారత్ మిషన్ పదవ వార్షికోత్సవంలో ముంపు బాధితులకు స్వచ్ఛతమైన సేవలందించగలిగే తమ లక్ష్యం నెరవేరిందన్నారు. బాధితులకు సాయం అందించేందుకు తమ ఉద్యోగులు చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. వస్తు పంపిణీ కార్యక్రమంలో ఐ ఆర్ ఎస్ అధికారులు కాకర్ల ప్రశాంత్ కుమార్, బి.లక్ష్మీనారాయణ, బి.రవికుమార్, ఎం.నాగరాజు, జి.సీతారామరాజు జీఎస్టీ సూపరింటెండెంట్లు గాదె శ్రీనివాసరెడ్డి, ఈశ్వర్, చిట్టే వేంకటేశ్వరరావు, శ్రీకాంత్, సురేష్, కాకర్ల, శాఖమూరి,ప్రశాంత్ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.



## చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని సందర్శించిన సంచాలకులు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌర గ్రంధాలయ శాఖ సంచాలకులు ఠాగూర్ గ్రంధాలయం లో విద్యార్ధులకు ప్రతీ ఆదివారం నిర్వహించే చదవటం మాకిష్టం కార్యక్రమాన్ని రాష్ట్ర పౌర గ్రంధాలయ శాఖ సంచాలకులు డా.యం.ఆర్.ప్రసన్న కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల చేత కథలు చెప్పించారు, చదివించారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ ఆదివారం విద్యార్దులకు చదవటం పట్ల ఆసక్తిని పెంపొందించటానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. విద్యార్దులకు చిత్ర లేఖనంలో శిక్షణ ఇస్తున్నామని గ్రంధాలయ అధికారిణి కే.రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గ్రంథాలయం అధికారిణి, సిబ్బంది పాల్గొన్నారు.

## చలమలశెట్టి బాలాజీ రూ.20వేల ఆర్థిక సాయం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ఒకటో డివిజన్ పికేఎం కాలనీకి చెందిన మాదిరెడ్డి నాగలక్ష్మి గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆవిడకి జనసేన పార్టీ తరఫున చలమల శెట్టి బాలాజీ 20000 రూపాయలు ఆర్థిక సహాయం, నిత్యవసర సరుకులు అందజేశారు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమం చేయటం జరిగింది ఆ కుటుంబానికి ప్రతినెలా కూడా నిత్యవసర సరుకులు అందజేస్తామని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు వంపుగడవల చౌదరి,44వ డివిజన్ ఇంచార్జ్ చలమలచెట్టు రమేష్,బత్తిన దాస్, సుబ్బారావు, గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

## 23న మీకోసం నిర్వహిస్తాం



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ఈ నెల 23వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు.

### వాటర్ ప్లాంట్ సేవా సమితి ఆధ్వర్యంలో..

# వైభవంగా 6వ వార్షిక గణపతి పూజా మహోత్సవాలు







**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక 16వ డివిజన్‌లో వాటర్ ప్లాంట్ సేవా సమితి ఆధ్వర్యంలో 6వ వార్షిక గణపతి పూజా మహోత్సవాలు వైభవంగా ముగిశాయి. ఈ నెల 7వ తేదీ నుంచి 21వ తేదీ వరకు హోమాలు, పూజలు, వ్రతాలతో నిత్యం గణపతి నామస్మరణతో సమితి వారు ఏర్పాటు చేసిన పందిరి మండపంలో భక్తులంతా ప్రతి కార్యక్రమంలోను పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. 6 సంవత్సరాలు నిర్విఘ్నంగా ఈ మహోత్సవాలను చేపడుతున్న వాటర్ ప్లాంట్ సేవా సమితి వారిని భక్తులు అభినందిస్తున్నారు. ముఖ్యంగా ప్రతిష్టాత్మంగా ఏర్పాటు చేసిన పందిరి రాట్నం దగ్గర నుంచి వినాయక విగ్రహ నిమర్జన వరకు సేవా సమితి సభ్యులు ఒకరికొరకు సమన్వయపరుచుకుంటూ నిర్వహించడంతో అం దరి మన్ననలు పొందారు. 19వ తేదీ నిర్వహించిన అన్నసంతర్పణలో 5వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. చివరి రోజు నిర్వహించిన స్వామి వారి లడ్డూల వేలంపాటలో 40 కేజీల లడ్డు రూ.75,000లకు, 54 కేజీల లడ్డు రూ.83,000లకు, 21 కేజీల లడ్డు రూ.1,12,000లకు భక్తులు పాడినట్లుగా నిర్వాహకులు డొంకా రాజు తెలిపారు.

# లబ్ధిదారుల జాబితాను సచివాలయాల్లో ప్రదర్శించాం

### అభ్యంతరాల వ్యక్తం చేసిన వారిని నమోదు చేశాం : విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదివారం సాయంత్రం కండ్రిక, పాయికాపురం, ప్రకాష్ నగర్, వాంబే కాలనీ, రాజీవ్ నగర్ ప్రాం తాలలో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వరద ప్రభావితమైన 32 వార్డుల సచివాలయాల్లో వరద వల్ల ప్రజలకు కలిగిన నష్ట గణన తర్వాత వచ్చిన లబ్ధిదారుల జాబితాను 32 వార్డులో ఉన్న సచివాలయాల్లో ప్రదర్శించారని, వాటిలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో ప్రజలు దాన్ని స్పెషల్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ ఆఫీసర్ ని తెలుపవచ్చని నగరపాలక సంస్థ శనివారం ప్రకటించగా దానికి ప్రతిస్పందనగా ఆదివారం 32 వార్డ్‌లలో ఉన్న సచివాలయాలలో లబ్ధిదారుల జాబితాను ప్రజలు చూసుకోవడమే కాకుండా అభ్యంతరాలను వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆ సచివాలయంలో ఉన్న వార్డ్ సెక్రెటరీ వచ్చిన వారి పేర్లను నమోదు చేసుకుంటున్నారని తదుపరి వాటిని పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్ డ్రెస్సెస్ సిస్టంలో ఆన్లైన్ చేస్తారని తెలిపారు. ప్రజలు కేవలం ఆదివారమే కాకుండా సోమవారం కూడా వారి అభ్యంతరాలను తెలుపవచ్చని కమిషనర్ అన్నారు.

## విలేకరులు కావలెను

సూర్య దినపత్రిక నందు

కంచికచర్ల, చందర్లపాడు,

ఇబ్రహీంపట్నం, వీరులపాడు మండలాల్లో

పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు, ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999